ఉష్ణ ఫలితాలు - రసాయన ఫలితాలు

1. విద్యుత్ ప్రవాహం వల్ల కలిగే ఉష్ణ ప్రభావాన్ని ఉపయోగించుకొని పనిచేసేవి?

జ. విద్యుత్ కుంపటి, ఇస్త్రీ పెట్టెలు, విద్యుత్ బల్బు

2. విద్యుత్ కుంపటి తయారీలో బంధకంగా ఏ పదార్థాన్ని ఉపయోగిస్తారు?

జ. కెయొలిన్ లేదా ఆస్బెస్టాస్

3. విలువైన విద్యుత్ కుంపట్లు ఏ పదార్థంతో చేస్తారు?

జ. ఎబొనైట్

4. విద్యుత్ కుంపటిలో తీగ కొనలు సీలు ఎందుకు చేస్తారు?

జ. కుంపటిలో హ్రస్వ వలయాలు ఏర్పడకుండా

5. ఇళ్లలో ఉపయోగించే విద్యుత్ కెటిల్, విద్యుత్ కాఫి పిల్టర్లలో అడుగు భాగాన ఉష్ణం జనించడానికి అమర్చేది?

జ. విద్యుత్ వేడి పళ్లెం

6. విద్యుత్‌నుపయోగించి చవక రకమైన లోహాలపై వెండి, బంగారు లోహాల పూతను ఏర్పరుచుట?

జ. విద్యున్మలామా(ఎలక్ట్రోప్లేటింగ్)

7. తమ ద్వారా విద్యుత్‌ను ప్రసరింపచేసుకునే ద్రవాలను ఏమంటారు?

జ. ద్రవ విద్యుద్వాహకాలు/ఎలక్ట్రోలైటు/విద్యుద్విశ్లేష్యాలు

8. విద్యుద్విశ్లేష్యం గుండా విద్యుత్ ప్రవహించేటప్పుడు జరిగే రసాయనిక చర్య?

జ. రసాయన విభజన

9. రసాయన విభజన అంటే?

జ. అణువులను పరమాణువులు లేదా అయాన్‌లుగా విభజించుట

10. మైలు తుత్తం రసాయన నామం

జ. కాపర్ సల్ఫేట్ ($CuSO_4$)

11. కాపర్ సల్ఫేట్ ద్రావణం ద్వారా విద్యుత్‌ను పంపితే విద్యుత్ విశ్లేషణం జరిగి ఏర్పడేవి?

జ. ధనావేశిత కాపర్ అయాన్‌లు, రుణావేశిత సల్ఫేట్ అయాన్‌లు

12. ఇనుము తుప్పు పట్టకుండా నిరోధించడానికి ఉపయోగించే పదార్థాలు?

జ. నికెల్, క్రోమియం

13. లోహ ఖనిజాల నుంచి, పరిశుభ్రమైన లోహాలను విద్యుద్విశ్లేషణం ద్వారా పొందడమే?

జ. లోహ సంగ్రహణం

14. గ్రామఫోన్ రికార్డులు, ఎలక్ట్రిక్ ప్రింటింగ్‌లు తయారు చేయడానికి ఉపయోగించే పద్ధతి?

జ. విద్యుద్విశ్లేషణ పద్ధతి

15. విద్యుద్వాహక తీగ ద్వారా ఎలక్ట్రాన్లు ప్రవహించేటప్పుడు వాటి గమనానికి అవరోధం కల్పించేవి?

జ. ధనావేశిత అయాన్‌లు

16. విద్యుత్ ప్రవాహానికి అవరోధాన్ని కల్పించే పదార్థం?

జ. విద్యుత్ నిరోధం

17. విద్యుత్ శక్తి ఉష్ణశక్తిగా మారడానికి కారణం?

జ. విద్యుత్ నిరోధం

18. ఓ తీగ నిరోధం ఆధారపడే అంశాలు?

జ. పొడవు, మధ్యచ్ఛేద వైశాల్యం, ఉష్ణోగ్రతలపై

19. వాహకం ద్వారా విద్యుత్ నిరోధం, దాని పొడవు, మధ్యచ్ఛేద వైశాల్యానికి ఉన్న సంబంధం?

జ. విద్యుత్ నిరోధం పొడవుకు అనులోమానుపాతం, వైశాల్యానికి విలోమానుపాతం.

20. నిరోధానికి ప్రమాణం?

జ. ఓమ్

21. ఓ వలయంలో విద్యుత్ ప్రవాహాన్ని పెంచడానికి, తగ్గించడానికి ఉపయోగించేది?

జ. రియోస్టాట్

22. ఎలక్ట్రిక్ బల్బులో ఫిలమెంట్‌గా తక్కువ మందం తీగలను వాడడానికి కారణం?

జ. సన్నని పొడవైన తీగచుట్ట ఎక్కువ నిరోధంను కలిగి ఉంటుంది.

23. ఫిలమెంటు అంటే?

జ. ఎక్కువ నిరోధం ఉన్న సన్నని పొడవైన తీగచుట్ట

24. ఎలక్ట్రానిక్స్‌లో వివిధ భాగాలను అతికించి వలయాలను పూర్తి చేయడానికి ఉపయోగించే సాధనం?

జ. సోల్డరింగ్ గన్

25. సోల్డరింగ్ చేయడానికి ఉపయోగించే మిశ్రమ లోహం ఎలా ఉండాలి?

జ. తక్కువ ఉష్ణోగ్రత వద్ద కరిగేదిగా ఉండాలి.

26. నిరోధంలో ఉత్పత్తి అయిన ఉష్ణ శక్తిని ఏమంటారు?

జ. జౌలు ఉష్ణం

27. విద్యుత్ ప్రవాహాన్ని ఉపయోగించుకొని ఉష్ణశక్తిని ఉత్పత్తి చేసే సాధనాల్లో ఏ లోహంతో చేసిన అధిక నిరోధం కలిగిన తీగ ఉంటుంది?

జ. హీటింగ్ ఎలిమెంట్

28. విద్యుద్విశ్లేష్యాల ద్వారా విద్యుత్‌ను పంపినపుడు రసాయన చర్యలు జరిగే ప్రాంతం?

జ. ఎలక్ట్రోడ్‌ల వద్ద

29. లోహసంగ్రహణ విధానంలో స్వచ్ఛమైన లోహం దేనిపై పూతగా ఏర్పడుతుంది?

జ. కేథోడ్‌పై

30. ఎలక్ట్రోప్లేటింగ్ విధానం ద్వారా రాగి వస్తువులపై వెండి పూత వేయడంలో పూత వేయాల్సిన వస్తువును దేనిగా తీసుకోవాలి?

జ. కేథోడ్‌గా

31. రాగి వస్తువులపై వెండి పూత పూయడంలో విద్యుద్విశ్లేష్యంగా ఉపయోగించేది?

జ. సిల్వర్ నైట్రేట్ ($AgNO_3$)

32. విద్యుద్విశ్లేష్యాన్ని కలిగి ఉండి, విద్యుద్విశ్లేషణ చేయడానికి వీలున్న పాత్రను ఏమంటారు?

జ. ఓల్టా మీటరు

33. గృహోపయోగాలకు వాడే విద్యుచ్ఛక్తి ప్రమాణం?

జ. కిలో వాట్ అవర్ (KWH)